నవభూమి
www.navabhoomi.in
5 | హైదరాబాద్
సోమవారం
11, ఆగస్టు ,2025

# లాభాల ప్రకటనపై గుర్తింపు సంఘం యాజమాన్యం మౌనమెందుకు?

**రామకృష్ణాపూర్-నవభూమి:** లాభాల ప్రకటనపై గుర్తింపు సంఘం యాజమాన్యం మౌనమెందుకు వహిస్తున్నారని వెంటనే లాభాల వాటాను ప్రకటించాలని బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్ స్వామి, అల్లి రాజేందర్ డిమాండ్ చేశారు.ఆదివారం పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వెంకట్ స్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉండే యాజమాన్య వైఖరి సరికాదని గుర్తింపు సంఘం ఈ విషయంలో మౌనంగా ఉండటం సరైనది కాదని వెంటనే లాభాలు కార్మికులకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.తాము గతంలో జూలైలో ఇప్పిచ్చామని గొప్పలు చెప్పే నేటి నాయకులు ఆగస్టు వచ్చిన లాభాలు ప్రకటించకుండా ఉన్న యాజమాన్యంపై ఒత్తిడి తేకపోవడం వెనక ఆంతర్యమేమిటో చెప్పాలని అన్నారు. గత సంవత్సరం లాభాలు ప్రకటించిన తీరుపై కార్మికులు గుర్రుగా ఉన్నారని,ఈసారి అలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వడ్లకొండ ఐలయ్య, అలవాల సంజీవ్, వివిధగనుల ముఖ్య నాయకులు జడల ప్రవీణ్, ఆగిడి రాజ్ కుమార్, నాగవెల్లి శ్రీధర్, ధనిశెట్టి సురేష్, బద్రి ఆదర్శ్, లింగాల రమేష్, మాహమ్మద్ తాజుద్దీన్, నాగరాజు పాల్గొన్నారు.




# కీ.శే.శ్రీమతి అల్లం ఉమా రాణి ప్రధమ వర్ధంతి ఘన నివాళులు

### బిషప్ దుర్గం ప్రభాకర్

### తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకులు






**హుజూర్‌నగర్ ఆగస్టు 10 (నవభూమి):** హుజూర్‌నగర్ శ్రీ నగర్ కాలనీలోని విజయ విద్యా మందిర్ స్కూల్ ప్రాంగణంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రంధాలయం సంస్థ చైర్మన్, ప్రస్తుత కబడ్డీ సూర్యాపేట జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు అల్లం ప్రభాకర్ రెడ్డి సతీమణి అల్లం ఉమా రాణి ప్రధమ వర్ధంతి కార్యక్రమంలో ఆర్సియం ఫాదర్ సిస్టర్స్ వారి కొరకు, వారి కుటుంబం కొరకు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవులు నాయకులు బిషప్ దుర్గం ప్రభాకర్, ఐయన్‌టీయుసి రాష్ట్ర కార్యదర్శి దక్షిణ ఇండియా రైల్వే మెంబెర్ యర్రగాని నాగన్న గౌడ్, ఉమ్మడి నల్గొండ జిల్లా సి. సీ. టీ. చైర్మన్ పోకల అశోక్ (గాబ్రియేల్), హెబ్రోన్ సొసైటీ చైర్మన్ బ్రదర్ పీతరా చారి హైదరాబాద్ ,కాంగ్రెస్ పార్టీ క్రైస్తవ రాష్ట్ర నాయకులు ఉటు కూరి రాజు, పేతురు పాల్గొని చిత్రపటానికికి నివాళులు అర్పించారు.

## గృహ నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సర్పంచ్



**రామగిరి, ఆగస్టు 10 నవభూమి న్యూస్:** రామగిరి మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన మేడగొండ. కొమరయ్య- కొమరమ్మ నూతన గృహ నిర్మాణ పనులు ఆదివారం ప్రారంభించారు. తాజా మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పివి రావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సందెవేన. కుమార్, జక్కుల ఆశాలు, పెంచాలా అభిలాష్,ఎలుక కుమార్, జక్కుల అజయ్, మేడగొండ.లస్మయ్య, ఎలుక కుమార్, సిరిపురం రాకేష్, మేడగొండ.కత్తి మహేష్, మేడకొండ మధుకర్,జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి: వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్



**వీపనగండ్ల,ఆగస్టు 11 నవభూమి:** వీపనగండ్ల మండల పరిధిలోని అన్ని గ్రామాల నూతన పట్టాదారు రైతులు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి అన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ,,, కొత్తగా భూమి పాస్ పుస్తకం పొందిన రైతులు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని అన్నారు. రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారం, రైతు పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, రైతు ఆధార్ పత్రం, నామిని ఆధార పత్రం వ్యవసాయ కార్యాలయంలో సమర్పించాలని అన్నారు.ఆగస్టు 14 1996 నుండి ఆగస్టు 147 సంవత్సరం మధ్యలో పుట్టిన వారు అర్హులని, 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు గల రైతులు రైతు బీమాకు అర్హులని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతల తోడ్పాటు

**చేవెళ్ల,ఆగస్టు 10, నవభూమి:** చేవెళ్ల బాలికల జిల్లా పరిషత్ పాఠశాలలో మరుగుదొడ్లు, మౌలిక సదుపాయాల కోసం, పాఠశాల ముందు రోడ్డు ఏర్పాటుకు రెడ్డి శెట్టి శ్రీనివాస్ పర్యవేక్షణలో చేవెళ్ల ప్రభుత్వ పాఠశాల 1990, 7తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు బండారి చెన్నారెడ్డి, కనకామామిడి తిరుపతిరెడ్డి, దేవర వెంకట్ రెడ్డి,ముప్ప అమరేందర్ యాదవ్, మల్గారి లక్ష్మారెడ్డి, గడ్డం దయానంద్ మరియు 1990, 7 తరగతి బ్యాచ్ సభ్యులు మొత్తం రూ.5 లక్షలు అందించనున్నారని వారు తెలిపారు. బండారి చెన్నారెడ్డి, కనకమామిడి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పనులు జరగనున్నాయని తెలిపారు. చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా రూ. 1 లక్ష అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.



### అన్నం పెట్టే రైతన్న సాగు విద్యుత్ మోటార్లకు

# కన్నం పెట్టిన దొంగన్న

- పాలకులు వ్యవసాయ విద్యుత్ మోటార్లు, పరికరాలు చోరీ నివారణ చర్యలు తీసుకోవాలి
- రైతుకు తక్షణ సహాయమందించాలి
- తెలంగాణ మట్టిమనిషి పాండురంగారావు



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు10:-** దేశానికి అన్నం పెట్టే రైతన్న సాగు మోటార్లకు కన్నం పెట్టి కష్టాల పాలు చేయకే అని చోరికి పాల్పడే వారిని కోరుతూ తెలంగాణ మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు సోషల్ మీడియాలో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగలు పరికరాలు దొంగతనం రైతుల కష్టాలను యుద్ధ ప్రాతిపధికన విద్యుత్, వ్యవసాయ, పోలీస్ శాఖలు సమన్వయంతో పని చేసి దొగతనాల నివారణ చేపట్టాలని మట్టిమనిషి వేనేపల్లి పాండురంగారావు అన్నారు.వ్యవసాయం మొదలుపెట్టినప్పటి నుండి రైతుకు పుట్టెడు కష్టాలున్నాయన్నారు.ఇవి ఇవాల్టి వి కావు. భూమి మీద మనిషి వ్యవసాయం పేరుతో రైతు అవతారం ఎత్తి నప్పటినుండి వున్నవే అన్నారు. ఈ ఆధునిక కాలంలో పాతవాటి తో పాటు కొత్తవి చేరినవన్నారు. కష్టనష్టాలు మాత్రం తప్పలేదు.అందులో విద్యుత్ తీగలు పరికరాలు యంత్రాలు దొంగతనం చేయడం.ఈ సారి వర్షాలు ఆలస్యంగా పడటంతో రైతులు అనేక కష్ట నష్టాలు ఎదురుకుంటున్నారు. ఇప్పుడిప్పుడే వర్షాలు పడు తుంటే రైతులు విత్తనాలు విత్తడం, నార్లుపోయడం నాట్ల పనులు చేస్తున్నారు.గత రెండు దశబ్దాలు గా రైతులు విద్యుత్ వాడకం బాగా పెరిగిందన్నారు. దీనికోసం అనేక పోరాటాలు ఉద్యమాలు జరగడం ముదిగొండ, కాల్ దారి,భషీర్ బాగ్ ల్లో పోలీస్ కాల్పుల్లో రైతులు ప్రాణాలు కోల్పోవడం జరిగిందన్నారు.గత దశాబ్దంగా విద్యుత్ కోత లేకపోవడంతో మరింత వాడకం పెరిగిందన్నారు. దీనిని అవకాశంగా తీసుకుని కొందరు వ్యసన పరులు సోమరిపోతులు వ్యవసాయ బోర్ల కాడ, బావుల కాడ, యంత్రాలు, పరికరాలు తీగలు ఎత్తుకుపోతున్నారు. దీనివల్ల రైతుకు చాలా నష్టం జరుగుతుందన్నారు. ఈ కాలంలో రైతులదగ్గర డబ్బులు వుండవు, వున్నా అవి కొనుకోచ్చి మళ్ళీ ఏర్పాటు చేసుకోవాలంటే, పనివాళ్ళు దొరకరు, విద్యుత్ శాఖ సిబ్బంది అందుబాట్లో వుండరు, కాలం నెత్తిమీదకు వస్తది. రైతుకు దుఃఖం మిగులుతదన్నారు. ఒక్కోసారి రైతు ల ప్రాణాలు పోవడం కూడా జరుగుతుంది, రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భం కూడా వుందన్నారు.ఇది ఒక ఊరి, మండల, జిల్లా సమస్య కాదు రాష్ట్ర సమస్య. ఇది అన్ని రాష్ట్రాల్లలోనూ వుందన్నారు. దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకుని నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.వ్యవసాయ, విద్యుత్, పోలీస్ శాఖ వాళ్ళు ఈ దొంగతనాలా వలన జరిగే కష్టనస్టాల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దొంగతనాలు చేయకుండా చూడాలి, దొంగతనం జరిగిన వెంటనే మూడు శాఖలు స్పందించి ఆ రైతుకు నష్టం జరగకుండా ఆ పనిముట్లు తాత్కాలిక ఏర్పాటు చేయాలన్నారు.పోలీసులు దొంగలను పట్టుకుని వాటిని తిరిగి స్వాదీన పర్చుకుని వెంటనే రైతులకు అందించాలన్నారు.దొంగలు మళ్ళీ దొంగతనం చేయకుండా అతని స్థితి గతులు పరిశీలించి దొంగతనానికి గల కారణాలు తెలుసుకుని వాటిని నివారించాలన్నారు.దొంగలు వాటిని అమ్మకుండా పాత సామాన్లు కొనేవాళ్ళకు కొన్ని సూచనలు చేయాలన్నారు.వాటిని అమ్మే వ్యక్తి వాటిని పగల కొట్టకుండా, ముద్దగా చేయకుండా ఉంటేనే తీసుకోవాలన్నారు.అమ్మే అతనికి ఆధార్ కార్డు ఉండాలి,సీసీ కెమెరాలు ఉండాలన్నారు.విద్యుత్ శాఖ లైన్ మెన్ అనుమతి పత్రం ఉ%శీ%డాలన్నారు.వీటిని పాటించని వారిని రైతుల విద్యుత్ సామాగ్రి దొంగ ల నుంచి కొన్నవాళ్ళను కూడ శిక్షించి వాళ్లకు జరిమాన విధించాలి, వారి లైసెన్స్ రద్దు చేయాలన్నారు.దొంగలు, తెచ్చిన వాహనాన్ని వెంటనే అమ్మివేసి ఆ డబ్బును విద్యుత్ శాఖకు ఇచ్చి వాటిని రైతుల అవసరాలకు ఖర్చు పెట్టాలన్నారు. దొంగలు రైతులు అయితే రైతుబందు బందు చేయాలి రుణమాఫీ రద్దు చేయాలి దొంగలను చేరసాలలో పెట్టకుండా ఆ రైతుల పొలం లో పనిచేయించాలన్నారు.దొంగల మానసిక ఆర్థిక సామాజిక స్థితిగతులను పరిశీలించి చేయాలన్నారు.మళ్ళీ ఆ వ్యక్తులు ఇంకోసారి దొంగలుగా మారకుండా చూడాలన్నారు.పోలీసులు దీన్ని చిన్న విషయంగా తీసుకోవద్దన్నారు.పట్టిచ్చిన వారికి పోలీసులు బహుమతులు ఇవ్వాలన్నారు. వాళ్ళకు ఏ ఇబ్బంది రాకుండా చూడాలన్నారు. వాళ్ళు కోరితే వాళ్ళ పేర్లు రహస్యంగా ఉంచాలన్నారు.ప్రభుత్వ%శీ% వెంటనే స్పందించి వ్యవసాయ, విద్యుత్, పోలీస్, న్యాయ శాఖలతో చర్చించి దీనికోసం కొత్త చట్టం తేవాలన్నారు.రైతులు వాడే వస్తువులు తయారు చేసే కంపెనీలకు చెప్పి అవి రైతులవి అని గుర్తుపట్టేలా సాంకేతిక విధానాలు ఉండాలన్నారు.రైతులు అప్రమత్తంగా ఉ%శీ%డాలి,ఆధునిక జిపిఎస్, సీసీ కెమెరాలు వాడాలన్నారు.దొంగతనం జరిగినప్పుడు రైతులు కలిసి కట్టుగా ఉ%శీ%డాలి దొంగలను పట్టుకోవాలన్నారు. రైతుకు అండగా ఉండాలి కావాల్సినవి తాత్కాలికంగా అందించాలన్నారు. దొంగతనం జరిగినప్పుడు కుటుంబసభ్యులు ఇరుగు పొరుగు-బంధువులు స్నేహితులు ఎవరన్నా చేసి వుండే అవకాశం ఉందా అని ప్రజలు ఆరా తీయండి, ఉంటే వాళ్ళను మార్చండి లేదా పట్టివ్వండన్నారు.పాత సామాన్లు కొనేవాళ్లకు అనుభవంతో అమ్మేవాళ్ళు ఎవరో పసిగట్టవచ్చన్నారు. రైతుల వస్తువు లు తెచ్చినప్పుడు పైన చెప్పిన జాగ్రత్తలు తీసుకోండి రైతుల విద్యుత్ పనిముట్లు పరికరాలు తీగలు దొంగ తనం చెయ్యడం మామూలు విషయం కాదు. అది రైతుకు జీవన్మరణ సమస్యన్నారు. దొంగతన%శీ% చేయడం కూడా బాగా శ్రమతో కూడిన పని అందులోను కష్టాలు వుంటాయన్నారు. దొరికితే సామాజిక అవమానాలు ఉంటాయి దెబ్బలు తింటారన్నారు. ఇంత చేసి రైతుకు వందరూపాయలు నష్టం కలిగిస్తే దక్కేది పది రూపాయలు, బాగుపడేది లాభ పడేది దళారి వ్యాపారి, దొంగ మీరవుతారన్నారని చోరికి పాల్పడుతున్న వారిని కోరారు.

## 24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించిన పోలీసులు

- నిందితుడి అరెస్ట్,13తులాల బంగారం సొత్తు స్వాధీనం




**రామకృష్ణాపూర్-నవభూమి:** 24 గంటల్లోనే దొంగతనం కేసును ఛేదించి నిందితుడిని చాకచక్యంగా పట్టుకుని దొంగిలించబడిన పూర్తి సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ తెలిపారు.ఆదివారం పట్టణ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఏసీపీ రవికుమార్ తెలుపుతూ పట్టణంలోని స్థానిక పద్మావతి కాలనీకి చెందిన మేకల రాజయ్య ఇంట్లో శనివారం గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనం చేసి 13 తులాల బంగారు ఆభరణాలను దొంగిలించారు.బాధితుడు పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్ఐ రాజశేఖర్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ గారి ప్రత్యక్ష పర్యవేక్షణలో దర్యాప్తును ముమ్మరం చేయగా, మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత తమ సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. దొంగతనం జరిగిన ప్రాంతంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు.ఆదివారం అమ్మాగార్డెన్ ఏరియాలోని సీసీ ఫుటేజీని పరిశీలించగా, అదే వ్యక్తి అక్కడ కనిపించడంతో పోలీసులు వెంటనే ఆ ప్రాంతానికి చేరుకోగా పోలీసులను చూసిన నిందితుడు పారిపోయేందుకు ప్రయత్నించగా బృందాలు అతడిని చాకచక్యంగా పట్టుకున్నారు.అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా దొంగిలించబడిన బంగారు ఆభరణాలు లభ్యమయ్యాయి.విచారణలో నిందితుడు పద్మావతి కాలనీలో దొంగతనం చేసినట్లు అంగీకరించగా, దొంగిలించిన బంగారాన్ని అమ్మేందుకు వెళు తుండగా పట్టుబడినట్లు తెలిపాడు.నిందుతుడు జాడి సురేష్(28) మంచిర్యాల రాజీవ్ నగర్ చెందిన వ్యక్తి గా గుర్తించారు. నిందితుడిపై గతంలో 5 కేసులు ఉన్నట్లు ఏసీపీ తెలిపారు.పోలీసులు నిందితుడి వద్ద నుండి




13తులాల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకుని,అతడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.-ప్రతి ఇంటికి సీసీ కెమెరా తప్పనిసరి - బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఈ కేసును ఇంత త్వరగా ఛేదించడంలో సీసీ కెమెరాల పాత్ర అత్యంత కీలక పాత్ర పోషించిందని అన్నారు. నేరాల నియంత్రణలో, నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు పోలీసులకు ఎంతగానో సహాయపడతాయని, ప్రజలు తమ నివాస గృహాలు, వ్యాపార సంస్థల వద్ద తప్పనిసరిగా నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. భద్రతకే కాక, సమాజ భద్రతకు కూడా దోహదపడుతుందని,సీసీ కెమెరాలు దొంగలకు నిరోధకంగా పనిచేస్తాయని తెలిపారు.24 గంటల్లో కేసును ఛేదించి, అత్యంత ప్రతిభ కనబరిచిన మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, రామకృష్ణాపూర్ ఎస్ఐ రాజశేఖర్, మందమర్రి ఎస్ఐ రాజశేఖర్, సీసీఎస్ ఎస్ఐలు మధుసూదన్, లలిత,పాల్గొన్న సిబ్బందికి ఏసీపీ రవికుమార్ ప్రత్యేకంగా అభినందించి రివార్డులు అందజేశారు.

## రాహుల్ గాంధీ పీపీటీ ప్రదర్శనలో పాల్గొన్న ఎంపి,ఎమ్మెల్యేలు



**జనగామ నవభూమి ప్రతినిధి :** టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులునాయిని రాజేంద ర్ రెడ్డి, కెఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్ రెడ్డిలతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఎన్నికల కమిషన్ అక్రమాలపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్గాంధీ సిద్ధంచేసిన పిపిటిని ప్రదర్శించడంలో పాల్గొన్నారు ఈసందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ, బీహార్ ఓటర్ల జాబితాలో అవక తవకలు చోటు చేసుకున్నాయని నాయకుడు రాహుల్గాంధీ గుర్తించి ఆధారాలతో సహా ప్రశ్నిస్తే కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమీషన్ ఇప్పటివరకు స్పందించ లేకపోవడం సిగ్గుచేటుగా ఉందని విమర్శించారు.ఒక్క నియోజక వర్గంలోనే లక్ష ఓట్లు పెరగటం, ఒకే ఇంటి నెంబర్ పై 200-300 ఓటర్ల నమోదు కావటాన్ని పరిశీలిస్తే అవన్నీ తప్పుడు ఓట్లని అర్థమవు తున్నని పేర్కొన్నారు.మూడోసారి అధికారంలోకి వచ్చేందుకు మోడీ అమిత్షాలు ఈసీని ఉపయోగించు కుని అనేక అవకతవకలకు పాల్పడ్డారనిఆరోపించారు.రాహుల్గాంధీ కుటుంబం త్యాగాల గురించి ఏమాత్రం అవగాహన లేని వ్యక్తి మనకు ప్రధానిగా ఉండటం మన దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈకార్య క్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎంపీ పసునూరి దయాకర్, లైబ్రరీ చైర్మన్ అజీజ్ ఖాన్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి.శ్రీనివాస్ రావు, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు, కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్,జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కుసుమ వరుణ్ కాంగ్రెస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.





## బిఎమ్ఎస్ బహిరంగ సభను విజయవంతం చేయండి




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి:** నేడు జిల్లా కేంద్రంలోని సిసిసి కార్నర్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంగ్, భారతీయ మజ్దూర్ సంఘ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సాయంత్రం 4 గంటలకు బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతుందని బిఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు కుంటాల శంకర్ తెలిపారు.ఆదివారం జిల్లా కేంద్రంలోనీ బిఎమ్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశం శంకర్ మాట్లాడారు.ఈ సభకు ముఖ్య అతిథిగా జాతీయ బొగ్గు పరిశ్రమల ఇంచార్జి కొత్త కాపు లక్ష్మారెడ్డి,బిఎమ్ఎస్ రాష్ట్రస్థాయి నాయకులు విచ్చేస్తున్నారని తెలిపారు.ఈ సభకు బిఎమ్ఎస్ అనుబంధ సింగరేణి బొగ్గుగని కార్మికులు,జిల్లా పరిసర ప్రాంత సంఘటిత,అసంఘటిత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఎమ్ఎస్ జిల్లా కార్యదర్శి మద్దూరి రాజు యాదవ్, ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, రత్నాకర్ మహానంద్, సంగెం లక్ష్మణ్, దుర్గం రాజమల్లు, మురుకుంట్ల మధు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి జన్మదిన కానుకగా రేషన్ కార్డులు పంపిణీ చేసిన జిల్లా పర్యాటక అధికారి నరసింహ





**వీపనగండ్ల ఆగస్టు 11నవభూమి:** వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన వేడుకలను జిల్లా పర్యాటక అధికారి కల్వరాల నరసింహా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ అధికారి కల్వరాల నరసింహ మాట్లాడుతూ,,, మంత్రి జూపల్లి కృష్ణారావు జన్మదిన సందర్భంగా గ్రామంలోని 42 మంది లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ అర్హులైన పేదవారికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని అన్నారు.అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం నూతన రేషన్ కార్డులు ప్రజలకు పంచుతూ సన్న బియ్యం పంపిణీ చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గ్రామంలో ఇంకా 153 మంది లబ్ధిదారులకు రేషన్ కార్డులో ప్రొసిడింగ్ లో ఉన్నాయని అన్నారు. జూపల్లి కృష్ణారావు ఆధ్వర్యంలో కొల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకిష్టయ్య, దాసరాజు కర్రన్న, బాల వెంకటయ్య, పోచమోని వెంకటయ్య, చింత దయాకర్, తిరుపతయ్య, మండల రాముడు, ఆంజనేయులు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలలో తక్షణ ప్రవేశాలకు నేడే చివరి రోజు



**కాటారం,ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఖాళీగా ఉన్న పాలిటెక్నిక్ సీట్లను సోమవారం తక్షణ ప్రవేశాల ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు,పాలీసెట్ 2025 ఉత్తీర్ణులైన,అనుత్తీర్ణులైన వారు,ప్రవేశ పరీక్ష రాసి సీటు పొందని విద్యార్థులు నేరుగా ఆగష్టు 11 తేదీన కళాశాలలో అన్ని ధ్రువ పత్రాలతో సంప్రదించి తక్షణమే సీటు పొందవచ్చని,విద్యార్థినీ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలియజేసారు.

## 13లోపు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయ అధికారిణి అంబికా సోని



**జనగామ నవభూమి ప్రతినిధి:** కొత్త పట్టా పాస్ బుక్‌లతోఈనెల 13 లోపు రైతుబీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని రైతులకు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి అంబికా సోని తెలిపారు. 2024-25 సంవత్సరానికి సంబంధించి జూన్ 5 వరకు కొత్త పాస్‌బుక్‌లు పొందిన రైతులు రైతుబీమాపథకం-2025పాలసీలో చేరడానికి దరఖాస్తుచేసుకోవాలని తెలిపారు .జిల్లాలోని పలుమండల గ్రామ,ఏఈవోలు రైతుబీమా వివరాల నమోదు కార్యక్రమాన్ని చేపడతారని అధికారిణి తెలిపారు.ఈయొక్క అవకాశాన్ని రైతులు సద్వినియోగ పరచుకో గలరని జిల్లా వ్యవసాయ అధికారిణి అంబికా సోని తెలిపారు.

నవభూమి
www.navabhoomi.in
6 హైదరాబాద్
సోమవారం
11, ఆగస్టు ,2025

# ఘనంగా పైళ్ళ శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 10:** భువనగిరి ప్రాంతాన్ని పూర్తిస్థాయి అభివృద్ధి ప్రదాతగా మారిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి అన్నారు. పురపాలక కేంద్రంలో బిఆర్ఎస్ మండల ,పట్టణ శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైళ్లశేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి పైల శేఖర్ రెడ్డి అని వారు అన్నారు, నియోజకవర్గంలో ప్రతి వ్యక్తికి ఆపద అంటే ఆదుకునే ఆపన్న అస్తంగా మారి హృదయం ఉన్న నేత పైళ్ల శేఖర్ రెడ్డి అని వారు తెలిపారు,ఈ కార్యక్రమంలో వీరితోపాటు పట్టణ శాఖ అధ్యక్షుడు సీత వెంకటేష్, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ బాత్ క లింగస్వామి యాదవ్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, నోముల మాధవరెడ్డి, అయితే రాజు బిక్షపతి, కుంటోళ్ల మహేష్ గౌడ్,పట్టణ ప్రధాన కార్యదర్శి గునీగంట మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ బత్తుల శ్రీశైలం గౌడ్, ఆర్ల వెంకటేష్ ఆర్ల వెంకటేష్,మండల మహిళా నాయకులు కర్నాటి అంజమ్మ, నాయకులు సారా బాలయ్య, గోరంటి ప్రదీప్ రెడ్డి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గుండు రాజేశ్వరి, మాజీ కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, నాయకులు ఆర్ల లింగస్వామి, యువజన నాయకులు చింతకింది కిరణ్, సిత్రశ్రవణ్, కందాడి రఘుమారెడ్డి, నోముల ఉపేందర్ రెడ్డి, సిద్ధగోని లింగస్వామి, మక్బుల్, తదితరులు పాల్గొన్నారు.

# దేవర వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



**చేవెళ్ల, ఆగస్టు 10 నవభూమి:** చేవెళ్ల పీఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా పేద విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేయడం అభినందనీయమని సామాజికవేత్త, పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు పేర్కొన్నారు. ఆదివారం చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా కస్తూర్బా బాలికల వసతి గృహంలో చేవెళ్ల మైనారిటీ నాయకులు మొహమ్మద్ ఖదీర్ పాషా, సయ్యద్ ఫరూక్ లు కథల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసినందుకు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. దేవర వెంకట్ రెడ్డి జన్మదిన సందర్భంగా చేపట్టిన ఇలాంటికార్యక్రమాలను అందరూ స్ఫూర్తిగా తీసుకుని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తోడ్పాటునందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ జెడ్పీటీసీ మాజీ సభ్యులు కాలే శ్రీకాంత్ , సహకార సంఘ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి ,పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు, సహకార సంఘ డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, టేకులపల్లి శ్రీనివాస్ స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

# జన్మదినం సందర్బంగా ఉచిత రక్తదాన శిబిరం

### పిఎసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినం చేవెళ్లలోని వీరయ్య గార్డెన్‌లో మెగా ఉచిత రక్తదాన శిబిరం





**చేవెళ్ల, ఆగస్టు 10, నవభూమి:** చేవెళ్ల సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి జన్మదినం సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ పట్టణకేంద్రంలో వీరయ్య గార్డెన్ లో సామాజికవేత్త, పర్యావరణ అవార్డు గ్రహీత రామకృష్ణారావు సహకారంతో గాంధీ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా ఉచిత రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సహకార సంఘ చైర్మన్ వెంకట్ రెడ్డి హాజరై స్థానిక నేతలు, అభిమానులతో కలిసి శిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువత, అభిమానులు నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత రక్తదాతల స్ఫూర్తిని మరియు అంకితభావాన్ని ప్రశంసించారు. మరియు యువత ఇలాంటి మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో అభిమానులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అనాధాలకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేసిన లయన్స్ క్లబ్ సభ్యులు పన్నీరు సారంగపాణి

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 10:** జనగామ జిల్లా దేవరుప్పుల మండలం సీతారాంపురం గ్రామంలోని అనాథ ఆశ్రమంలోలో లయన్ పన్నీరు సారంగపాణి వృద్ధులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొని వృద్ధులతో మమేకమై, స్నేహపూర్వకంగా మాట్లాడి, సేవ కార్యక్రమం పట్ల తమ అంకిత భావాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పన్నీరు సారంగపాణి మాట్లాడుతూ.. సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించినందుకు లయన్స్ క్లబ్ సభ్యులుకు,అనాథ ఆశ్రమం సబ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# కేవలం ఒక్క క్లిక్‌తో ఇందిరమ్మ ఇళ్ల స్టేటస్ చెక్



**జనగామ నవభూమి ప్రతినిధి** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగాచేపట్టినఇందిరమ్మ ఇళ్లపథకంకిందలబ్ధిదారులబిల్లుల స్టేటస్‌ను కేవలం సులభంగానే చెక్ చేసుకొని తెలుసుకోవడానికి ఒక కొత్త ఆన్‌లైన్ సదుపాయాన్ని అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం తెలిపారు. ఇకపై లబ్ధి దారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండానే ఇంటి బిల్లు ఎక్కడి వరకు వచ్చిందో? ఏదశలో ఉందో ? లేదా ఏకారణంతోఆగిపోయిందని అటువంటి పూర్తి సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందవచ్చున్నారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు వేగంగా కొనసాగు తున్నాయని ఈస్కీమ్ కింద గుర్తించిన లబ్ధిదారుల ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేసే దిశగా ముందుకెళ్తున్నారన్నారు పనులు ఆధారంగా ప్రభుత్వం కూడా నిధులను జమ చేస్తోందని ప్రతి సోమవారం బిల్లుల చెల్లింపు కొనసాగుతోందన్నారు. అయితే చాలా మంది ఖాతాలో డబ్బులు పడ్డాయా? లేదా? అనేది తెలుసు కోవటానికిఆఫీసులచుట్టూతిరుగు తున్నారని అన్నారు. అలాంటి బిల్లుల పేమెంట్ గురించి తెలుసు కునేందుకు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో. రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కీలక నిర్ణయం. తీసుకుందని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతితోపాటు బిల్లులపేమెంట్ వివరాలను సులభంగా తెలుసు కునేందుకు వీలుగా వెబ్ సైట్‌లో ఆప్షన్లను తీసుకొచ్చిందన్నారు. లబ్ధిదారుల వివరాలు,ఇళ్ల పురోగతి, బిల్లుల చెల్లింపుల స్టేటస్ చెక్ చేసుకునేలా మాడిఫై చేసిందన్నారు బిల్లుల పేమెంట్తో పాటు ఇంటి పురోగతి స్టేటస్ను తెలుసుకునేందుకు లబ్ధిదారులు ముందుగా హెచ్టీటీపిబీ// ఇందిరమ్మ ఇండ్లు.తెలంగాణ. గౌట్.ఇన్ వెబ్ సైట్‌లోకి వెళ్ళి హెూం పేజీలో స్టేటస్ పైకి వెళ్లాలని తెలిపారు. ఇక్కడ ఆధార్ నెంబర్ లేదా మొబైల్ నెంబర్ లేదా ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ నెంబర్ లేదా అప్లికేషన్ నెంబర్ను ఎంట్రీ చేసి సబ్మిట్ చేస్తే మీ ఇంటి నిర్మాణానికి సంబంధించిన పూర్తి వివరాలు డిస్ ప్లే అవుతాయనివివరించి తెలిపారు. ప్రభుత్వం తాజాగా తీసుకొచ్చిన ఆప్షన్స్ తో లబ్ధిదారులు తరచూ కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేదని. నేరుగా హెచ్ టి టి పి://ఇందిరమ్మఇండ్లు. తెలంగాణ.గౌట్.ఇన్ వెబ్ సైట్లోనే సంబంధిత సేవలను చాలా సులభంగా పొందొచ్చున్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన సందేహాలు నివృత్తి చేయడం, ఫిర్యాదుల స్వీకరణ కోసం 040-29390057 టోల్ ఫ్రీ నెంబర్నుప్రభుత్వంఅందుబాటులో తీసుకువచ్చిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ తెలిపారు.

### విద్యార్థుల విద్యా యాత్ర చరిత్ర,

# సంస్కృతి, ప్రకృతి మేళవింపు





**జనగామ నవభూమి ప్రతినిధి ఆగస్టు(10)** బచ్చన్నపేట మండలానికి చెందిన విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రాష్ట్రపతి నిలయం,తెలంగాణరాష్ట్రఅసెంబ్లీ, రాష్ట్ర మ్యూజియం, పురావస్తు మ్యూజియం పరిసరాలను సందర్శించి,అరుదైన అనుభవాన్ని సొంతం చేసుకున్నారు. 16జూలై 2025న రాష్ట్రపతి నిలయం సందర్శన ప్రొసీడింగ్ రావడంతో, అవకాశం ఉన్నట్లు తెలుసుకుని, అందులోని నెంబర్కు కాల్ చేసి ఎం.ఝాన్సీలక్ష్మి కావలసిన తేదీని ఎంపిక చేసుకోవడం జరిగింది. సహచర ఉపాధ్యాయులు రాజు, యాదగిరి, రాజులతో చర్చించి 07 ఆగస్టు 2025ని నిర్ణయించారు. స్లాట్బుకింగ్ అనంతరం ధృవీకరణ వచ్చాకఏర్పాట్లుమొదలయ్యాయిపల్లెవెలుగు బస్సుఛార్జీ,మ్యూజియం, ప్లానిటోరియం టికెట్లతోఒక్కొక్కరినుండి500రూ" వసూలు చేయగా, కొంతమంది విద్యార్థుల ఖర్చు ఉపాధ్యాయులే భరించారు. హెచ్ఎం రిటైర్మెంట్ ఎఫ్ఏ-1 పరీక్షలు, ఆడిటింగ్ వంటి బిజీషెడ్యూల్ మధ్యకూడాయాత్రా ప్రణాళికను నిలబెట్టారు. ఆగస్ట్ 7 తెల్లవారుజామున వంటవారు ఉప్మా%-%టమోటో చట్నీ, పులిహోర సిద్ధం చేశారు. మినరల్ వాటర్ క్యాన్లు,పేపర్ ప్లేట్లు, చెత్త సంచులు సిద్ధం చేశారు. ఉదయం 6:30కి బస్సు బయలుదేరి, ఘట్కేసర్ ఔటర్వద్ద ఇతర ఉపాధ్యాయులు జాయిన్ అయ్యారు. బొల్లారం గేట్ వద్ద అల్పాహారం అనంతరం రాష్ట్రపతి నిలయానికి చేరు కున్నారు. రిజిస్ట్రేషన్ సమస్యను వాట్సాప్ ధృవీకరణతో పరిష్క రించారు. రాష్ట్రపతి నిలయం సందర్శన1860 నాటి హెరిటేజ్ బంగ్లా, దర్బార్ హాల్, ప్రెసిడెంట్ డైనింగ్ రూమ్, చెరియల్ ఆర్ట్‌తో అలంకరించిన అండర్‌గ్రౌండ్ టన్నెల్, రాక్ గార్డెన్, హెర్బల్ గార్డెన్, బటర్‌ఫ్లై గార్డెన్, 160 ఏళ్ల వయస్సు గల "టాకింగ్ ట్రీ" వటవృక్షం, మేజ్ గార్డెన్, చారిత్రక జెండా స్తంభం ప్రతిరూపం, రాతి శిల్పాలు, సాంప్రదాయ బావులు వంటిఅనేకఆకర్షణీయప్రదేశాలను విద్యార్థులు ఆసక్తిగా వీక్షించారు. తర్వాత తెలంగాణ అసెంబ్లీని సందర్శించి, హౌస్ సీటింగ్, సెషన్ల నిర్వహణపై ఎస్పీ మార్గదర్శనం పొందారు. అనంతరం రాష్ట్ర మ్యూజియంలో ఈజిప్ట్ మమ్మీ, విలువైన పురావస్తు ప్రదర్శనలను చూశారు. సాయంత్రం 7:45కి తిరిగి పాఠశాల పాయింట్ చేరు కున్నారు. ఈవిద్యా యాత్ర విద్యార్థులకు చరిత్ర, సాంస్కృతిక వారసత్వం, ప్రకృతి అందాలు, ప్రభుత్వ వ్యవస్థపై ప్రత్యక్ష అనుభవాన్నిఅందించింది. ఈ టూర్ విజయవంతం కావడానికి తోడ్పడిన ఉపాధ్యాయులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, సహాయక సిబ్బందికి జిల్లాకలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అరిబండికి విప్లవ జోహార్లు

**నేరేడుచర్ల ఆగస్టు10 నవభూమి ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకుడు మిర్యాలగూడెం మాజీ శాసనసభ్యులు అమరజీవి కామ్రేడ్ అరి బండి లక్ష్మీనారాయణ వర్ధంతిని ఈరోజు స్థానిక సిపిఐఎం కార్యాలయం లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ మాట్లాడుతూ కామ్రేడ్ అరి బండి తెలంగాణలో ప్రాంతంలో జరిగిన వ్యక్తి జాగృతి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా సాగిన పోరాటంలో పాల్గొని భూమి భుక్తి విముక్తి కై జరిగిన సాయుధ రైతాంగ ంపోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని నాటి నిజాం నిరంకుశ విధానాలపై పోరాటం చేశాడని అన్నారు బడిపంతులు ఉద్యోగానికి రాజీనామా చేసి ఈ ప్రాంత ప్రజా సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటం చేశాడని రైతాంగ సమస్యలపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప నాయకుడు అన్నారు మిర్యాలగూడ నియోజకవర్గం నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొంది ఈ ప్రాంత సమస్యలపై అసెంబ్లీలో కొట్లాడి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశాడని ఎలాంటి స్వార్థం లేకుండా నిరాడంబరమైన జీవితం గడిపిన గొప్ప నాయకుడు అన్నారు ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేసిన నాడే ఆయనకు నిజమైన విప్లవ జోహార్లు అర్పించిన వాళ్ళం అవుతామని అన్నారు ఈ కార్యక్రమంలో నీల గుర్రంరామ్మూర్తి సట్టు శ్రీను గుర్రం యేసు గుంజ రవీందర్ పాల్గొన్నారు




# నేడు ఘనంగా నులి పురుగుల నివారణ దినోత్సవ వేడుకలు



**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(10)** పిల్లలఆరోగ్య రక్షణకు నులిపురుగుల నివారణ కార్య క్రమన్నిరాష్ట్రవ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నేడు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆగస్టు 11వ తేదిన మందులు తినలేక పోయినా పిల్లల కోసం, ఆగస్టు 18న మాప్ అప్డేను నిర్వహించ నున్నట్లు అవగాహన సమన్వయంతోనే విజయవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సన్నాహక కార్యక్రమాన్ని డిటిఎఫ్ మీటింగ్ను బుధవారం సంబంధిత జిల్లా శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షించి మాట్లాడారు ,పిల్లల ఆరోగ్య వంతమైన ఎదుగుదలకు నులి పురుగుల నివారణ ఎంతో అవసరమన్నారు. ఇవి పోషకాహార లోపాలకు, బలహీనతకు విద్య ఆభ్యాసంలో వెనుకబాటుకు కారణమవుతాయన్నారు. ప్రతి తల్లి,తండ్రి ఉపాధ్యాయులు, అంగన్వాడి కార్యకర్తలుచురుకుగా పాల్గొనాలని కలెక్టర్ సూచించారు ఈకార్యక్రమంలో1-5 ఏళ్ల పిల్లలు అంగన్వాడి కేంద్రాల ద్వారా 28,990మందికి,6నుంచి 19 ఏళ్ల విద్యార్థులు ప్రాథమిక, ప్రాథమికోన్నత హైస్కూల్లో జూనియర్ కాలేజీల ద్వారా మందులు 84,898 మందికి వేయనున్నారనితెలిపారు. మొత్తం 1,13,888 మందికినులిపురుగుల కార్యక్రమంలో అల్బెండజోల్ 400 ఎంజీ మాత్రను వేయమన్నారు. మాత్రల మోతాదు1-2ఏళ్లు పిల్లలకు సగం టాబ్లెట్ పొడిచేసి నీళ్లలో కలిపి తాగించాలన్నారు. 2-3 ఏళ్ల వరకు ఒక టాబ్లెట్ పొడి చేసి నీళ్లలో కలిపి తాగించాలవి 3-19 ఏళ్ల పిల్లలకు ఒక టాబ్లెట్ పూర్తిగా నమలి మింగాలన్నారు. శిక్షణలతో సహా పూర్తిస్థాయి సన్నాహాలు తెలిపారు. మండల స్థాయి శిక్షణలు హెల్త్ సెంటర్ స్థాయి ప్రణాళికలు. పూర్తయ్యాయి అని కలెక్టర్ తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, ఇతర లైన్ డిపార్ట్మెంట్స్ తో సమన్వయంగా ఈకార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి పిల్లవాడికి మందులు అందేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్వో డాక్టర్ కే మల్లిఖార్జున రావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రతిబడిలో ప్రతి అంగన్వాడి కేంద్రంలో శిక్షణ పొందిన సిబ్బంది, మందులు సిద్ధంగా ఉంటాయని నులి పురుగుల నివారణ మందులు ప్రతిఒక్కరికి చేరేలా ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. ఇట్టి సమావేశంలోడిపివో స్వరూప,జితేందర్ రెడ్డి, డిఈఓ బోజన్న జిల్లా ప్రోగ్రామ్ అధికారులు, ప్రైవేట్ స్కూలు అసోసియేషన్ ప్రెసిడెంట్తదితరులుపాల్గొన్నారు.

# గ్రేస్ ఫంక్షన్ హాల్ను ప్రారంభించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

### మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి





**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(10):** లింగాల ఘనపూర్ మండలం నెల్లుట్ల గ్రామం నందు నూతనంగా నిర్మించిన గ్రేస్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా పాల్గొని ఆదివారం స్థానిక నాయకులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ఫంక్షన్ హాల్ను ప్రారంభించారు. అనంతరం ఫంక్షన్ హాల్ను పరిశీలించి, అందరికీ అందుబాటు ధరలలో అందించాలని సూచిస్తూఎమ్మెల్యే ఫంక్షన్ హాల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్య క్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యేకడియం

### మాజీఉపముఖ్యమంత్రి,స్టేషన్ ఘనపూర్,ఎమ్మెల్యే కడియం .శ్రీహరి





**జనగామ నవభూమి ప్రతినిధిఆగస్టు(10):** మృతుల కుటుంబాలను మాజీ ఉపముఖ్య మంత్రి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం.శ్రీహరి ఆదివారం ప్రమర్శించి ఓదార్చారు. లింగాల ఘనపూర్ మండలం కళ్లెం గ్రామానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ బుశిగంపల ఉపేందర్ తండ్రి బుశిగంపల నర్సయ్య గౌడ్ ఇటీవల మరణించగా వారి చిత్ర పటానికి మాజీఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘన%శ్రీ%గానివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం అదే గ్రామానికి చెందిన. మబ్బు. యాదమ్మ మరణించగా ఆమె పార్థివా దేహానికి పూల మాలలు వేసి ఘన%శ్రీ%గా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్య క్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళుతున్న కానిస్టేబుల్ ప్రశాంతి దంపతులను సన్మానించిన ఎస్సై లింగారెడ్డి

**పాలకుర్తి నవభూమి ఆగస్టు 10:** జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ లో గత 5 సంవత్సరాలుగా ఉమెన్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న గుండాగాని. ప్రశాంతి సుబేదారి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా,పాలకుర్తి ఎస్ఐ లింగారెడ్డి కుటుంబ సమేతంగా ఉమెన్ కానిస్టేబుల్ ప్రశాంతిని తన భర్త అశోక్ గత ఐదు సంవత్సరాలుగా కొడకండ్ల పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తూ కాజీపేట పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళుతున్న సందర్భంగా ఇరువురు భార్యా భర్తలకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ లింగారెడ్డి మాట్లాడుతూ... ఉమెన్ కానిస్టేబుల్ ప్రశాంతి,తన భర్త అశోక్ ఇద్దరు 2009 లో కానిస్టేబుల్ గా సెలెక్ట్ అయినారని,ఇద్దరు కూడా పోలీస్ స్టేషన్లలో రైటర్ గా విధులు నిర్వహించి,పోలీస్ ఉన్నతాధికారులు, సిబ్బంది, మండల ప్రజల మన్ననలు పొందినారని ,గత ఐదు సంవత్సరాలుగా అంకిత భావంతో పనిచేసి బదిలీపై వెళుతున్న సందర్భంగా ఇరువురికి కృతజ్ఞతలు తెలుపుతూ వెళ్లిన పోలీస్ స్టేషన్ లో కూడా మంచి పేరు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా ప్రశాంతి, అశోక్ లకు శుభాకాంక్షలు తెలుపుతూ,, ఆశీర్వదించారు.



నవభూమి
www.navabhoomi.in
7 హైదరాబాద్
సోమవారం
11 ఆగస్టు 2025

# బీసీ బిల్లును కేంద్రం ఆమోదించాలని సిపిఎం ధర్నా

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 10:-** బీసీ బిల్లును వెంటనే అమలుకై కేంద్ర ప్రభుత్వం ఆమోదించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆదివారం సిపిఎం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీ బిల్లును అసెంబ్లీ లో ఆమోదించి కేంద్రానికి పంపారని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం బీసీ బిల్లును ఆమోదించాలన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేసి బీసీలకు న్యాయం చేయాలన్నారు. ముస్లిం మైనార్టీలలో వెనుకబడి ఉన్న వారికే రిజర్వేషన్ అని ముస్లిం లకు కాదన్నారు. ముస్లిం సాకు చూపి బిల్లును వ్యతిరేకించడం సరైందికాదన్నారు. ముస్లిమ్ మైనారిటీలు కూడా చాలా వెనకబడి ఉన్నారని వారి అభివృద్ధికి ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో అన్ని పార్టీలు మద్దతు తెలపాలన్నారు. ప్రభుత్వాలు ద్వంద వైఖరి వీడి బిల్లు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.రవినాయక్, శశిధర్ రెడ్డి, వినోద్ నాయక్, అయూబ్, నాయకులు గాదె పద్మ, కోడిరెక్క మల్లయ్య, గోవర్ధన, పిల్లుట్ల సైదులు, ఊర్మిళ, కరిమున్నిసా, పాపిరెడ్డి, కరీం, నాగుల్ హుస్సేన్, వదూద్, లక్ష్మీనారాయణ, కృష్ణయ్య, ఉన్నాం వెంకటేశ్వర్లు, రామారావు, వజీర్ పాల్గొన్నారు.




# జఫర్‌గఢ్ మండలంలోని మృతుల కుటుంబాలను కడియం పరామర్శ





**జనగామ నవభూమి ప్రతినిధి:** జఫర్‌గడ్ మండలం తమ్మడపల్లి(ఐ) గ్రామానికి చెందిన గాలి.రాణి, తుమ్మ అన్నమ్మ తల్లి కూతుర్లుఇటీవలదారుణహత్యకు గురికాగా,మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఇలాంటి దారుణమైన సంఘటన జరగడం అత్యంత బాధాకరమని అన్నారు. జరిగిన ఘటనకు సంబందించిన విచారణను వేగవంతంచేయాలనీ, హంతకులనువెంటనేగుర్తించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు వీలైనంత తొందరలోనిందితులను గుర్తించి కఠిన శిక్ష పడే విధంగా చూస్తానని బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే హామీచ్చారు.అనంతరం అదే గ్రామానికి చెందిన రాడపాక కనకయ్య ఇటీవల మరణించగా ఆయన చిత్ర పటానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులనుపరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాదేపాక భాస్కర్ జన్మదిన వేడుకలు




**పాలకుర్తి నవభూమి ఆగస్టు 10:** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో..మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గాదేపాక భాస్కర్ జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ జిల్లా నాయకులు జలగం కుమార్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు గోనె మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సల్లోని గూడెంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాలు



**భూదాన్‌పోచంపల్లి నవభూమి ప్రతినిధి ఆగస్టు 10:** ఆదివారం మండలంలోని సల్లోని గూడెం గ్రామంలో ముత్యాలమ్మ బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు సామా రవీందర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు.

# అవంతిపురంలో ముత్యాలమ్మకు బోనాలు

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 10:-** మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామంలో ఆదివారం గ్రామ దేవత ముత్యాలమ్మకు గ్రామస్తులు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. గ్రామంలో ఆడపడుచులంతా నెత్తిపై బోనమెత్తగా సామూహిక వన భోజనాలు చేశారు. పవిత్ర శ్రావణ ఆదివారం పురస్కరించుకొని అమ్మవారికి చీరలు గాజులు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే బిఎల్ఆర్ కుమారుడి వివాహానికి హాజరై ఆశీర్వదించిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు





**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 10:-** గుంటూరు జిల్లా మంగళగిరి సికె ఫంక్షన్ హాలులో ఆదివారం జరిగిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుమారుడు ప్రసన్న కుమార్ వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, తుంగతుర్తి ఎమ్మెల్యే ఎం.శామ్యూల్, డిసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎంసి. కోటిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, మిర్యాలగూడ జర్నలిస్టులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

# ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అడుగుజాడల్లో నడిచి ప్రజాసేవ మరింత చేయాలి

**ఘనంగా మాజీ ఎంపీటీసీ శ్రీను నాయక్ జన్మదిన వేడుకలు**

**శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**కేక్ కట్ చేయించిన ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళ రెడ్డి**



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** రాజాపూర్ మండలం సింగమ్మ గడ్డ తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ఎంపీటీసీ శ్రీను నాయక్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఫోన్ చేసి శ్రీను నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే రాజాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శ్రీను జన్మదిన వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మాతృమూర్తి శశికళ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ శ్రీను నాయక్ మరింత ప్రజాసేవ చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే అభిమానులు, గిరిజన ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కాటారంలో మంత్రి శ్రీధర్ బాబు పర్యటన

**కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి వెల్లడి**



రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**కాటారం,ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో సోమవారం రోజున రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొననున్నారని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటన లో తెలియజేసారు.సోమవారం రోజున మధ్యాహ్నం 3:30 గంటలకు బిఎల్ఎం గార్డెన్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మహాముత్తారం,కాటారం,మల్హార్ రావు,మహదేవ పూర్,పలిమెల ఐదు మండలాల రేషన్ కార్డు లబ్ధిదారులకు రేషన్ కార్డుల పంపిణీ చేయ నున్నారు.ఐదు మండలాల లబ్ధిదారులకు పంపిణీ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ, మహాముత్తారం మండలంలోని లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందజేత,మేడిగడ్డ ప్రమాదంలో మరణించిన ఆరుగురు కుటుంబా లకు 1,00,000/- రూపాయల చొప్పున నష్ట పరిహారం అందజేత,సాయంత్రం 4:30 గంటలకు కాటారం గ్రామ పంచాయతీ సమీపాన గల సిఎస్ఆర్ నిధులు 36 లక్షల రూపాయలతో శ్రీపాద చిల్డ్రన్ పార్క్ అండ్ ఓపెన్ జిమ్ ప్రారంభోత్సవం ఉంటుందని, మద్దులపల్లి,ధర్మసాగర్,అంకుసాపూర్, రేగులగూడెం,కాటారం,కొత్తపల్లె గ్రామ పంచాయతీ భవనాలకు శంకుస్థాపన,ఏడు అంగన్వాడీ భవనాలకు శంకుస్థాపన,సాయంత్రం 5:00 గంటల కు అయ్యప్ప టెంపుల్ కమ్యూనిటీ హాల్ లో కాటారం వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్ అండ్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం,అనంతరం సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలియజేశారు. కావున ఈ కార్యక్రమాన్ని కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,అన్ని విభాగాల నాయకులు,మహిళా సోదరీమనులు,మైనార్టీ సోదరులు,యూత్ నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

# రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచాలి

**మండల ప్రత్యేక అధికారి జిల్లా సహకార అధికారి పత్యా నాయక్**







**మిర్యాలగూడ నవభూమి ఆగస్టు 10:-** రెసిడెన్షియల్ పాఠశాలలో విద్యార్థుల హాజరు పెంచాలని మండల ప్రత్యేక అధికారి జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్ కోరారు. తెలంగాణ గిరిజన బాలికల పాఠశాల గిరిజన సంక్షేమ హాస్టళ్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, స్టోర్, వంటగదులను పరిశీలించి తాజా కూరగాయలు, పరిశుభ్ర ఆహార పదార్థాలు మాత్రమే విద్యార్థులకు అందించాలన్నారు. మూత్రశాలలు మరుగుదొడ్లు ప్రతిరోజు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బంది సమయపాలన పాటించే విధంగా ప్రిన్సిపాల్ బాధ్యత తీసుకోవాలని తెలిపారు. పాఠశాలలో అపరిశుభ్ర వాతావరణం కనబడితే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెసిడెన్షియల్ పద్ధతిలో నిర్వహించబడే పాఠశాలలో విద్యార్థులకు సెలవులు ఇవ్వకూడదని 100 శాతం హాజరు ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. హాస్టల్ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి అభ్యసన సామర్థ్యాలు పెంపొందింప చేయుటకు వార్డెన్లు బాధ్యత వహించాలన్నారు.

# పట్టా పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతు, రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

**కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ**



**కాటారం,ఆగస్టు 10 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన పట్టా పాస్ బుక్ ఉన్న ప్రతి రైతు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని కాటారం వ్యవసాయ శాఖ అధికారిణి పూర్ణిమ ఒక ప్రకటనలో తెలియజేసారు.దరఖాస్తుదారుని వయసు 18 సంవత్సరములు నుండి 59 సంవత్సరాల లోపు ఉండాలని,ఆధార్ కార్డు లో ఉన్న వయసు మాత్రమే పరిగణలోకి తీసుకొన బడునని,దరఖాస్తు దారుడు పట్టా పాస్ బుక్, ఆధార కార్డ్,నామిని ఆధార్ కార్డు,దరఖాస్తు ఫారం తో ఆగస్టు 13 వ తేదీ లోపు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సమర్పించాలని,పట్టాదారు మాత్రమే వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# రవీంద్రభారతిలో శివశంకర్ జయంతి ఉత్సవాలు.. హాజరైన ముఖ్యనేతలు



**హైదరాబాద్ నవభూమి, :** నేడు దివంగత నేత పుంజల శివశంకర్ 96వ జన్మ దినోత్సవం సందర్భంగా రవీంద్రభారతిలో ఆయన జయంతి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడారు.రాజ్యాంగ పరిరక్షణ, న్యాయం, వెనుకబడిన వర్గాల సాధికారత కోసం పనిచేసిన ప్రజాసేవకుడిగా.. శివశంకర్‌కు గొప్ప పేరుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తాను విద్యార్థిగా రాజకీయల్లో ఉన్నపుడు శివశంకర్ కాంగ్రెస్ పార్టీలో ఎన్నో బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆయన కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించారని చెప్పుకొచ్చారు. రాజకీయ కుటుంబ నేపథ్యం లేకపోయినా.. చిన్నస్థాయి నుంచి రాజకీయాల్లోకి వచ్చి ఎంతో పేరుని సంపాదించారని పేర్కొన్నారు. రాష్ట్ర రాజకీయాలతో పాటు దేశ రాజకీయాల్ని కూడా ఆయన ప్రభావితం చేశారని తెలిపారు. చిన్న వయసులోనే ఎంతో ఘనతను, పేరు ప్రతిష్టను సాధించారని చెప్పారు. త్వరలోనే రాష్ట్రంలో ఆయన విగ్రహాలను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. పిల్లలకి శివశంకర్ జీవిత చరిత్ర పాఠంగా చెప్పాలని మంత్రి పొన్నం సూచించారు.తెలంగాణ నుంచి భారత దేశం స్థాయికి ఎదిగిన బలమైన నేత శివశంకర్ అని ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ కీర్తించారు. శివశంకర్ పనితనాన్ని, ప్రజలకు చేసే సేవని అప్పట్లోనే ఇందిరాగాంధీ గుర్తించారని అన్నారు. బీసీలకు 42% రిజర్వేషన్లు ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైందంటే శివశంకర్ లాంటి వ్యక్తుల స్ఫూర్తి అని పేర్కొన్నారు. బీసీలకు అధికారం వచ్చినప్పుడే రాజ్యాంగానికి అధికారం వస్తుందని స్పష్టం చేశారు. సామాజిక న్యాయం కోసం పోరాడిన శివశంకర్ గురించి తెలంగాణ ప్రజలకే కాదు.. తెలుగు ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందని అద్దంకి దయాకర్ ఉద్ఘాటించారు.

# అధికారం మారడంతో రోడ్డు స్థంబాల స్పైరల్ లైట్ల రంగు మారింది



**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 10:-** అధికారం మారడంతో వీధి లైట్ల రంగు కూడ మారింది. మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే అదే పార్టీ రంగు మారుతుంది. మిర్యాలగూడ ఎమ్మెల్యే గా బిఆర్ఎస్ కు చెందిన నల్లమోతు భాస్కర్ రావు, మునిసిపల్ చైర్మన్ గా తిరునగరు భార్గవ్ ఉన్నపుడు పట్టణంలో ప్రధాన సాగర్ రోడ్డు డివైడర్ మధ్య ఉన్న బట్టర్ ఫ్లై విద్యుత్ స్థంబాలకు గులాబీ రంగు స్పైరల్ విద్యుత్ లైట్లు అలంకరించారు. ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ నేత బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఎన్నిక అయ్యారు. బిఆర్ఎస్ కు చెందిన అప్పటి మునిసిపల్ చైర్మన్ భార్గవ్ సీనియర్ నేత కుందూరు జానారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఆయన కాంగ్రెస్ లో చేరే వరకు గులాబీ స్పైరల్ లైట్లు వెలిగాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే ఉండటం వల్ల ఆయనను మంచి చేసుకునే యత్నంలో మూడు రంగుల స్పైరల్ లైట్లు ఏర్పాటు చేశారు. మొత్తం అధికారం మారడంతో లైట్ల రంగులు కూడ మారాయి.

# రాష్ట్రపతి సందర్శనకు ఆసక్తి కలిగిన వారు స్లాట్బుకింగ్ చేసుకోగలరు

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



**జనగామ నవభూమి ప్రతినిధి:** సెప్టెంబర్ వరకు రాష్ట్రపతి నిలయం సందర్శనకు ఆసక్తికల్గినవారు040-29560518 నంబర్‌కు సంప్రదించిముందస్తుగా స్లాట్ బుకింగ్ చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.

# రైతు బీమాకు పెనుగండం: 13తో ముగియనున్న పాలసీ గడువు




**చిన్నంబావి ఆగస్టు 10 నవభూమి :** సెలవు రోజుల్లో సర్క్యులర్ జారీ చేస్తూ ఈ నేల 13 తో గడువు ముగుస్తుందని ఇందులో శని, ఆదివారాలు సెలవు రోజులు మిగిలిన మూడు రోజులు మాత్రమే పని దినాలు ఉన్నాయి ఈ మూడు రోజుల్లో రైతుల నుంచి భీమాకు సంబంధించిన ఫారాలు (పేపర్ లు) తీసుకోవాలని ఏఈఓ లకు ప్రభుత్వం ఒత్తిడి చేస్తూ మీ సావు మీరు చావండి కానీ గడువులోగా పూర్తి చేయండి అన్నట్టు ఉంది ప్రభుత్వ వ్యవహారం గత ప్రభుత్వంలో 20 రోజులు టైం ఇస్తున్నప్పటికీ ఇప్పుడు మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం మూడు రోజులు మాత్రమే గడువు విధించడం ఎంతవరకు సమంజసమని రైతులు చర్చించుకుంటున్నారు ఆసుపత్రులలో పట్టణ ప్రాంతాల్లో ఉన్నవారికి సమాచారం చేరడానికి మూడు రోజుల టైం పడుతుంది వారు దరఖాస్తు చేసుకునే టైం కూడా ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసం రైతులకు రైతు బీమా ఎగనామం పెట్టడం కోసమే ప్రజాపాలన ప్రభుత్వం ఈ విధంగా చేస్తుందని రైతులు చర్చించుకుంటున్నారు జూన్ 5 వరకు కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన రైతుల మాత్రమే అప్లై చేసుకోమనడం ఎంతవరకు సమంజసం ఇప్పటివరకు ఆగస్టు 10 వరకు వచ్చిన పాస్ పుస్తకాలకు అవకాశం ఇవ్వాలి కానీ జూన్ 5 వరకు కొత్త పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు అని చెప్పడం ప్రభుత్వం రైతులను నిర్లక్ష్యానికి గురి చేస్తూ రైతులకు మొండి చెయ్యి చూపించడం కోసమే ఈ విధంగా చేస్తుందని ప్రభుత్వంపై మండిపడుతున్న రైతులు రైతు సోదరులు పట్టాదార్ పాస్ పుస్తకము, ఆధార్ కార్డు నామినీకి సంబంధించినవి ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ రైతు బీమా ఫాము ఇవన్నీ కూడా జిరాక్స్ ప్రతులను తీసుకొని రైతులు రైతు వేదికలలో ఏఈఓ లకు ఇవ్వాలని ఏవో మురళి తెలపడం జరిగింది

# కురుమ సంఘం ఆధ్వర్యంలో సామూహిక బోనాలు

**మిర్యాలగూడ నవభూమి, ఆగస్టు 10:-** మిర్యాలగూడ పట్టణం లోని కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం శ్రావణమాస బోనాలు సమర్పించారు. పట్టణంలోని రాజీవ్ చౌక్ నుంచి బంగారు గడ్డ బీరప్ప దేవాలయం వరకు కురుమ మహిళలు నెత్తిన బోనం ఎత్తగా సంప్రదాయ బేరి డప్పు చప్పుళ్ల మధ్య పెద్ద సంఖ్యలో మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రతీ ఏటా శ్రావణ మాసంలో సామూహిక వనభోజనాలు నిర్వహిస్తూ ఐక్యత చాటుతున్నట్లు నిర్వహణ కమిటీ సభ్యులు తెలిపారు.





# ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి చెరువతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలాఫలకం ఏర్పాటు



**పెద్దపంజాణి నావ భూమి న్యూస్ ఆగస్టు 10:** పెద్దపంజాణి మండలం రాజు పల్లి పంచాయతీ రాజు పల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శిలాఫలకం పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి సూచనల మేర అంబేద్కర్ శిలాఫలకాన్ని మాల మహానాడు ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది రాజు పల్లి గ్రామంలో బాల రెడ్డి సొంత స్థలం అంబేద్కర్ శిలాఫలకానికి ఆవిష్కరించడానికి ఐదు అడుగుల సొంత స్థలాన్ని ఇవ్వడం జరిగింది,

ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆర్.అశోక్ గారు మాల మహానాడు మండల అధ్యక్షుడు టీ ఏం.మంజునాథ్ ప్రచార కార్యదర్శి కె తిప్పయ్య కార్యదర్శి రామచంద్ర మండల్ యువత అధ్యక్షులు పీ వెంకటేష్ దాసినంపల్లి శివయ్య అప్పనపల్లి మునిరత్నం జయరాం జయప్ప ఎల్లప్ప మరియు ప్రజా సంఘ నాయకులు రాజు పల్లి పంచాయతీ దళిత కుటుంబ సభ్యులు మరియు రాజు పల్లి టిడిపి పంచాయతీ ప్రెసిడెంట్ మంజునాథరెడ్డి భాను ప్రతాప్ రెడ్డి రాజేష్ రెడ్డి మరియు బలరేడ్డి వాళ్ల కుమార్ రెడ్డి చందు మోహన్ రెడ్డి గ్రామస్తులు నాగరాజా అంజప్ప శివయ్య ఇంకా కొంతమంది గ్రామస్తులు పాల్గొని ఈ శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగింది

ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా జరుపుకున్న రాజు పల్లి పంచాయతీ కులమత బేధాలు లేకుండా అందరూ కలిసి ఆనందంగా జరుపుకోవడం జరిగింది

## గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా పూజారి వెంకటరత్నం నాయుడు



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు ను జనసేనకు కేటాయించారు. జనసేన సీనియర్ నాయకులు, గాలాయగూడెం గ్రామానికి చెందిన పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం దెందులూరు నియోజకవర్గం అధ్యక్షులు పూజారి వెంకటరత్నం నాయుడునును ప్రభుత్వం గాలాయగూడెంసహకార సంఘం బ్యాంకు సొసైటీ అధ్యక్షులుగా నియమించింది, వీరు తోపాటు గాలాయిగూడెం సహకార సంఘం బ్యాంకు డైరెక్టర్లుగా భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ ను మరో డైరెక్టర్ అక్కినేని కుచేంద్రులను నియమించింది. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు బొకేలు అందజేసి తనను ఎంపిక చేసినందుకు జనసేన పార్టీకి, కూటమి సభ్యులకు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి జనసేన భాజపా నాయకులు నూతన సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షుడిగా ఎంపికైన పూజారి వెంకటరత్నం నాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు.

## వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటా: ఉషశ్రీ








**అనంతపురం ఆగస్టు 10 నవభూమి బ్యూరో :** శ్రీ సత్య సాయి జిల్లా, పెనుకొండ నియోజకవర్గం.సోమందేపల్లి మండలంలోని బ్రాహ్మణపల్లి, గుడిపల్లి, వెలదడకల, పంచాయితీలలో, తుంగోడు పంచాయతీలోని కావేటినాగేపల్లి నందు రచ్చబండ కార్యక్రమం నిర్వహించి, సోమందేపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి "బాబు ష్యూరిటీ–మోసం గ్యారెంటీ" కార్యక్రమం లో శ్రీసత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ పాల్గొన్నారు.బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ కార్యక్రమానికి అడుగడుగున్న అపూర్వ ఆదరణ లభించింది.సూపర్ సిక్స్ పథకాలంటూ మోసం చేసి అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, రైతులకు ఏ ఒక్క పంటకు నష్టపరిహారం చెల్లించలేని చేతకాని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు.మంత్రి సవిత అవినీతికి అంతేలేకుండా పోతోందని మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ విమర్శించారు.వైఎస్ఆర్సిపి నాయకులను కార్యకర్తలను అక్రమ కేసులతో భయభ్రాంతులకు మంత్రి సవిత గురి చేస్తున్నారన్నారు.అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే ఉండదు.వైయస్సార్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటానని శ్రీ సత్యసాయి జిల్లా వైసిపి అధ్యక్షురాలు పెనుకొండ వైసిపి ఇంచార్జ్ మాజీ మంత్రి ఉషశ్రీ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సోమందేపల్లి మండల ప్రజాప్రతినిధులు, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బ్రాహ్మణపల్లి, గుడిపల్లి, వెలదడకల, తుంగోడు పంచాయతీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వినాయక విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం



**దెందులూరు. ఆగస్టు 10 నవ భూమి :** "పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో జరిగిన శ్రీ వినాయక విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారికి లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ మేక కనకరాజు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మర్యాదపూర్వ స్వాగతం పలికి శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలను అందించారు.



## నేత్రదానానికి ముందుకొచ్చి..

# స్ఫూర్తిగా నిలిచిన ఎమ్మెల్యే దగ్గుపాటి

- ఆలయాల్లో పూజలు,సేవా కార్యక్రమాలతో అభిమానం చాటుకున్న కార్యకర్తలు
- అర్బన్ నియోజకవర్గంలో ఘనంగా ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు
- ఈ పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టిన భిక్ష





**అనంతపురం ఆగస్టు 10 నవభూమి:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన జన్మదినం సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. తన మరణానంతరం తన నేత్రాలను దానం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఇవాళ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే దగ్గుపాటి జన్మదిన వేడుకలు భారీ స్థాయిలో నిర్వహించారు. 50 డివిజన్లు, 4 పంచాయతీలలో ఆయన జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా దగ్గుపాటి నివాసంలో ఉదయం వేద పండితులు ఆయనకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆయన రైల్వే స్టేషన్ మార్గంలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కోర్టు రోడ్డులో ఉన్న శ్రీ వరదాంజినేయ స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత దగ్గుపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుమార్తె ఆశ్రిత రోగులకు వారు బంధువులకు, అన్నదానం, పాలు బ్రెడ్డు పంపిణీ చేశారు. నారాయణపురంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. అనాధాశ్రమంలో వస్త్ర దానం, స్కూల్ పిల్లలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. కొంతమంది పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు అంతా మంచి జరగాలని పలు ఆలయాల్లో పూజలు నిర్వహించారు. కోర్టు ఆంజనేయ స్వామి దేవాలయంలో 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్బన్ టీడీపీ కార్యాలయం వద్ద భారీ స్థాయిలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు నిర్వహించారు. టిడిపి నాయకులు పళ్ళతో ఏర్పాటు చేసిన భారీ గజమాలతో ఎమ్మెల్యే దగ్గుపాటిని సన్మానించారు. భారీ కేక్ ను కేక్ కట్ చేసి ఎమ్మెల్యే దగ్గుపాటి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా జై దగ్గుపాటి అన్న నినాదాలతో మారుమ్రోగించారు. పార్టీ కార్యాలయం వద్ద రెడ్ క్రాస్ తో పాటు ఆలంబన జనార్ధన్ ఆధ్వర్యంలో నేత్రదానంపై అవగాహన కల్పించారు. ముందుగా తన నేత్రాలను దానం చేసి.. ఎమ్మెల్యే దగ్గుపాటి స్ఫూర్తిగా నిలిచారు. ఎమ్మెల్యే తోపాటు వారి సతీమణి శ్రీలక్ష్మి, కుమార్తె అశ్రితలు నేత్రదానం అందించారు. మనం చనిపోయిన తర్వాత మనకు వెలుగునిచ్చే విధంగా దేవుడు మంచి అవకాశం ఇచ్చారని..ప్రతి ఒక్కరూ నేత్రాలను దానం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మరోవైపు తనకు వచ్చిన ఈ ఎమ్మెల్యే పదవి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెట్టిన భిక్ష అని అన్నారు. తనకున్న ఈ స్థాయికి కారణం ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ అన్నారు. ఎప్పటికీ వారికి రుణపడి ఉంటానన్నారు. నన్ను నమ్మి ఇంత భారీ మెజారిటీతో గెలిపించిన అనంతపురం ప్రజలకు శక్తి ఉన్నంతవరకు పనిచేస్తానన్నారు. నాలుగేళ్లలో అర్బన్ నియోజకవర్గ అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, దగ్గుపాటి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏలూరి కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

- భారీగా తరలివచ్చిన ప్రజలు
- ప్రజా సేవే లక్ష్యంగా ఎమ్మెల్యే ఏలూరి వైద్య సేవలు





**పర్చూరు, ఆగస్టు 10 (నవభూమి)** ఎమ్మెల్యే ఏలూరి సారథ్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా కంటి వైద్య శిబిరానికి ప్రజలు భారీగా హాజరయ్యారు. నోవా అగ్రి గ్రూప్, ఏలూరి చారిటబుల్ ట్రస్ట్, గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, శంకర్ కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఏలూరి క్యాంపు కార్యాలయంలో ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరం జరిగింది.ఉదయం మొదలుకొని క్యాంపు ప్రాంగణం జనసందోహంతో కిక్కిరిసింది. మహిళలు, పురుషులకు వేర్వేరు కౌంటర్లు, ప్రత్యేక షామియానాలు, మంచినీటి సదుపాయం, భోజన వసతి వంటి ఏర్పాట్లు క్యాంపు ప్రతినిధులు చేశారు. మొదట బీపీ, షుగర్, రక్తపరీక్షలు నిర్వహించి, అనంతరం ఉచిత కంటి పరీక్షలు చేపట్టారు. మొత్తం 751 మంది హాజరుకాగా, 334 మందిని శస్త్రచికిత్సలకు రిఫర్ చేశారు.శిబిరం ప్రారంభానికి ముందు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి, ఏలూరి నాగేశ్వరరావు చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు తొండెపు ఆదినారాయణ, సీనియర్ నాయకులు కామేపల్లి హరిబాబులు తదితరులు ప్రసంగించారు. నియోజకవర్గంలో ఎవ్వరూ కంటి సమస్యలతో ఇబ్బందులు పడకూడదన్న లక్ష్యంతో ఎమ్మెల్యే ఏలూరి నిరంతరం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారని, రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవలో నిలుస్తున్నారని వారు కొనియాడారు.కార్యక్రమంలో మార్టూరు మండల పార్టీ అధ్యక్షులు తాటి నాగేశ్వరరావు, నల్లపునేని రంగయ్య చౌదరి, రాయపాటి సీతయ్య, తారక రామారావు, సాంబయ్య, పోపూరి శ్రీనివాసరావు, శివ నాగేశ్వరరావు, అడుసుమల్లి శ్రీనివాసరావు, కోటా కృష్ణ, గోరంట్ల శ్రీనివాసరావు, సుబ్బయ్య, మందపాటి అంజయ్య, శరత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాల ప్రాంతాలను

# పరిశుభ్రంగా ఉంచుకోవాలి



**బాపట్ల – నవభూమి :** బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశాలను అనుసరించి పురపాలక సంఘ పరిధిలోని 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ లో ఆదివారం సాయంత్రం బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారిణి పి.గ్లోరియా, మునిసిపల్ కమిషనర్ జి. రఘునాథ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో పి. గ్లోరియా ప్రమాదకర సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పురపాలక సంఘం తీసుకుంటున్న చర్యలను గురించి కమిషనర్ ని అడిగి వివరాలు తెలుసుకున్నారు. గడిచిన కొన్ని రోజుల నుండి విధిగా దోమల నివారణకు ప్రతిరోజు ఫాగ్గింగ్ నిర్వహిస్తున్నామని, నీటి నిలువల పైన యాంటీ లార్వాల్ పిచికారి చేస్తున్నామని అన్నారు. దోమల లార్వ వృద్ధి చెందకుండా ఇప్పటికే పట్టణంలోని అన్ని నీటి కుంటల లో దోమల లార్వాను తినే గంబూషియా చేపలను నీటిలోనికి విడుదల చేశామని అన్నారు. వార్డులలోని అన్ని డ్రైనేజీల లో మట్టి పూడికలు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామని తెలియజేశారు. రాజీవ్ గాంధీ కాలనీను అనుకోని వున్న నీటి కుంట లోని నీటిని గత 3 రోజులుగా మోటార్ల ద్వారా డ్రైనేజీ లోనికి తరలిస్తున్నామని వివరించారు.ఈ చెరువు దగ్గర కొన్ని షెడ్యూల్డ్ తెగల కుటుంబాలు గత కొన్ని సంవత్సరాల నుండి అక్కడే నివసిస్తున్నారన్నారు. లోతట్టు ప్రాంతం అయినందున వర్షాకాలం రావడం మొదలు,ఆ చెరువు నిండడం ద్వారా ఆ నీరు గృహ సముదాయాల మధ్యకు రావడం ద్వారా అనేక సంవత్సరాల నుండి ఆ కుటంబాలు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవడం దాని ద్వారా ప్రమాదకర వ్యాధులైన డెంగ్యూ, మలేరియా ద్వారా అనేక ఇబ్బందులకు గురైన పరిస్థితులను గురించి మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో గ్లోరియా కి వివరించారు. శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ దృష్టికి ఈ సమస్య తీసుకుని వెళ్లడం ద్వారా నీటి కుంటను పూడ్చడం ద్వారా వర్షాకాలం లో చెరువులో నీటి నిల్వలు లేకుండా ఉండవని దాని వల్లన వారి గృహాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉండదని వారి ఇబ్బందిని తొలగించవచ్చని మున్సిపల్ కమిషనర్ ఆర్డీవో గ్లోరియాకి తెలియజేశారు. అనంతరం ఆ కాలనీవాసులతో ఇరువురు కాసేపు ముచ్చటించారు. ప్రమాదకర వ్యాధుల పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు.అనంతరం ఆర్డీవో గ్లోరియా ప్రజల్ని ఉద్దేశించి మాట్లాడారు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని,కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, ప్రజలు గ్రహాల గృహ చుట్టుపక్కల పరిసరాల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గృహాల మధ్యలో నీటి తొట్టెలను గుర్తించి వాటిలో ని నీటిని తొలగించాలన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని,ఎటువంటి అత్యవసర అనారోగ్య పరిస్థితులలోనైన సమీపంలోని ఆరోగ్య కేంద్రాల లో సంప్రదించాలని సూచించారు. అత్యవసర పరిస్థితి దృష్ట్యా సచివాలయ ఏ.ఎన్.ఎం, ఆశ వర్కర్లు మీ గృహాలను సందర్శిస్తారని వ్యాధులను గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరిస్తారన్నారు.వారి వెంట పురపాలక సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

## గాలాయగూడెం సహకార సంఘం సొసైటీ బ్యాంకు డైరెక్టర్లుగా బిజెపి సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ ఎంపిక



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, కూటమి దెందులూరు మండలంలో విజయవంత అవడానికి విశేషమైన కృషిచేసిన దెందులూరు మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడిగా పనిచేసిన గాలాయగూడెం గ్రామానికి చెందిన భాజపా సీనియర్ నాయకులు మండూరి బుజ్జి గోపాల్ ను గాలాయగూడెం సహకార సంఘం బ్యాంకు సొసైటీ (త్రిసభ్య) కమిటీ డైరెక్టర్లుగా మండూరి బుజ్జి గోపాల్ ను ఎంపికయ్యారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, పార్టీ జనతా పార్టీ దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ, మండల పార్టీ గాలాయగూడెం భాజపా నాయకులు తోట ఆంజనేయులు, పలువురు నాయకులు రైతులు మండూరి బుజ్జి గోపాల్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తనపై నమ్మకంతో గాలాయగూడెం సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్ గా ఎంపిక చేసిన దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కీ, భారతీయ జనతా పార్టీకి కూటమి సభ్యులకు గాలాయగూడెం గ్రామ ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు

## నగరంలో జాతీయ జెండాలతో ఘనంగా ర్యాలీ



**అనంతపురం ఆగస్టు 10 నవభూమి:** ఈరోజు అనంతపురం నగరంలో స్థానిక కృష్ణ కళామందిర్ నుంచి సప్తగిరి సర్కిల్లో జాతీయ జెండా వరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా పురస్కరించుకొని జాతీయ జెండాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖులు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , సందిరెడ్డి శ్రీనివాసులు సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ ఎస్ ఏ కోరి చిరంజీవి రెడ్డి కాపు రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పురస్కరించుకొని గత సంవత్సరం మన దేశంలో ఎంతో ఘనంగా నిర్వహించమని అదే ఉత్సాహంతో ఈసారి కూడా నరేంద్ర మోడీ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని అనేక కార్యక్రమాలు ఇచ్చారని దేశ ప్రజలు ఈ దినోత్సవాన్ని ఒక పండుగలాగా చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అనంతపురం నగరంలో ఈరోజు జాతీయ జెండా పట్టుకుని రాజకీయాలకతీతంగా అనేకమంది ప్రజాప్రతినిధులతో ర్యాలీ నిర్వహించడం ఆనందకరమని, అలాగే ప్రతి ఇంటి మీద కూడా జాతీయ జెండాని కట్టి వారి యొక్క కుటుంబ సభ్యులతో స్వాతంత్ర దినోత్సవం చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు నగరంలో ఉన్నటువంటి అనేకమంది విద్యార్థి విద్యార్థినులు, జాతీయవాదులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నగరంలో ఉన్నా ప్రజా ప్రతినిధులు అశోక్ రెడ్డి, పై లా నరసింహయ్య ,ఈశ్వర్,నాగరాజు, ఆంజనేయులు,రాజేష్, ఆనంద్, లక్ష్మయ్య, చక్రధర్, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి విభాగం నాయకుడు గణేష్ , మారుతి, అయ్యన్న, కాటమయ్య, సాయి వివేక్,రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## విజయరాయి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులుగా బొప్పన సుధాకర్



**దెందులూరు ఆగస్టు 10 నవభూమి :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, దెందులూరు నియోజకవర్గం బాపిరాజుగూడెం గ్రామానికి చెందిన టిడిపి క్లస్టర్ ఇంచార్జ్గా ఉన్న బొప్పన సుధాకర్ను రెండవసారి విజయరాయి సహకార సంఘం బ్యాంకు అధ్యక్షులుగా ప్రభుత్వం నియమించింది. ఈ సందర్భంగా దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు విజయరాయి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు గా ఎంపికైన బొప్పన సుధాకర్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్కు బొకేనం అం దజేసి తనను ఎంపిక చేసినందుకు పార్టీకి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెదవేగి మండలంతో పాటు బాపిరాజు గూడెం రామచంద్రపురం తదితర గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు బొప్పన సుధాకుపలువురుకు శుభాకాంక్షలు తెలిపారు

## గుండుగొలను విశాల సహకార పరపతి సంఘం చైర్పర్సన్గా కొండబాబు

**దెందులూరు, ఆగస్టు 10 నవభూమి :** గుండుగొలను విశాల సహకార పరపతి సంఘం చైర్ పర్సన్గా గుండుగొలను గ్రామానికి చెందిన సిరి బత్తిన వీర వెంకట సత్యనారాయణ(కొండబాబు) నియమితులయ్యారు. సీనియర్ తెలుగుదేశం నాయకునిగా కొనసాగుతున్న శిరిబత్తిన కొండబాబు గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పరిధిలో గల అప్పటి భీమడోలు మండల పరిషత్ అధ్యక్షులుగా పనిచేశారు. పాలక మండలి త్రి సభ్య కమిటీ చైర్పర్సన్ గా ఈయనతో పాటు పర్సన్లు గా భలే మురళీకృష్ణ, మామిళ్ళపల్లి సాయి కృష్ణ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు సిరిబత్తిని కొండబాబును అభినందించారు

